క్లుప్తంగా

గ్రామ దేవతలకు ఎమ్మెల్యే పూజలు

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామంలోని ఆదివారం జరిగిన బోనాల పండుగలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పింగళ్‌రెడ్డి, శ్యామ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి, జంగయ్యగౌడ్, శంకయ్య, వాసు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

కార్మికులను క్రమబద్ధీకరించాలి

భువనగిరిటౌన్: మున్సిపాలిటీ ఓట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించాలని చేయాలని మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు మాయ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల యూనియన్ సమావేశం ఆదివారం భువనగిరిలో గంధమల్ల మాతయ్య అధ్యక్షతన జరిగినది. కార్యక్రమంలో ఈర్లపల్లి ముత్యాలు, పాలడుగు రవి, ఊదరి రామచందర్, యాదమ్మ, కొండ్, శాంతమ్మ ఉన్నారు.

ర్యాలీని విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్: భువనగిరిలో ఆగస్టు 13న నిర్వహించనున్న మాదిగల విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరిలో దళిత సంఘాల నాయకులు సమావేశంలో పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో భట్టు రామచంద్రయ్య, నాగారం అంజయ్య, బండారు రవివర్ధన్, సందేల శ్రీనివాస్, ఇటుకల దేవేందర్, దుబ్బ రామకృష్ణ, బర్రె సుదర్శన్ ఉన్నారు.

నేడు 'స్వచ్ఛదనం పచ్చదనం' ప్రారంభోత్సవం

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డులో సోమవారం 10.30 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం స్థానిక 13వ వార్డు ప్రగతి నగర్ వాటర్ ట్యాంక్ వద్ద అమృత్ 2.0 పథకం కింద రూ.21.80 కోట్ల నిధులతో చేపడుతున్న ట్యాంకుల నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సంతోష్ కుమార్

భువనగిరి క్రైం : వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం స్థానిక ప్రణీత్ షేప్ ఎదురుగా నిర్వహించగా రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా అన్నదానం చేయడం మంచి సాంప్రదాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షులు ఆకుల రమేష్, కోశాధికారి కటకం కృష్ణ, మాజీ అధ్యక్షుప మంచాల బుషికేశ్, పసుపునూరి మనోహర్, చందా మహేందర్ గుప్తా, మంచి కంటి రవి కుమార్, ఉప్పల రమేశ్, రెబల్ల సత్యనారయణ, పాలకుర్తి వేణుమాధవ్, కూరెళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

ఆలేరు: మండల పరిధిలోని మందనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరు ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వం నుంచి ఐదు మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి సురేష్, వెంకటేష్, రాజు, సోములు, నరేందర్, గణేష్, నవీన్, కర్ణాకర్, పాల్గొన్నారు.

నేడు ఏఐవైఎఫ్ జిల్లా సమావేశం

మోత్కూరు : భువనగిరిలో ఈ నెల 5న జరిగే ఏఐవైఎఫ్ జనరల్‌బాడి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి మొగుళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకు ఏఐవైఎఫ్ నిరంతర పోరాటాలు చేస్తుందన్నారు.

లారీ క్లీనర్ అదృశ్యం

వలిగొండ : వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన మండలంలోని నాగారం వద్ద ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం శ్రీచల్మా గ్రామానికి చెంది జాకీర్ లారీ క్లీనర్గా పనిచేస్తున్నాడు. గత మంగళవారం మధ్యాహ్నం స్క్రాప్ లోడుతో చౌటుప్పల్ నుంచి వలిగొండ మీదుగా భువనగిరి వెలుతున్న సమయంలో వలిగొండ మండలంలోని నాగారం గ్రామ రైల్వే గేటు సమీపంలో లారీ దిగి వెళ్లిపోయాడు. లారీ వద్దకు రాలేదని బంధువులకు సమాచారం ఇచ్చాడు. జూలై 31న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

పంచాయతీల్లో పడకేసిన పాలన

- అందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు
- గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి
- కార్యదర్శులపై పెరిగిన పనిఒత్తిడి



అడ్డగూడూరులో నిలిచిన మురుగు నీరు

అడ్డగూడూరు: గ్రామపంచాయతీలో పాలన పడకేసింది. సర్పంచుల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి పల్లెపాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేక ఎన్నో పనులకు ఆటంకాలు కలుగుతున్నాయి. నిధులు సకాలంలో రాకపోవడంతో ఆ భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతుంది. ఫిబ్రవరి 2వరకు సర్పంచ్‌లు, పాలకవర్గాలకు జీపీల బాధ్యత ఉండేది. గ్రామంలో ఏ పని కావాలన్నా వారే ముందు ఖర్చు చేసి తర్వాత బిల్లులు డ్రా చేసుకునే వారు. వారి పదవీకాలం ముగిసిన తర్వాత ఆ భారం పంచాయతీ కార్యదర్శులపై పడింది. జీపీలకు నిధులు రాకపోవడంతో కార్యదర్శులు సొంతంగా రూ.వేలల్లో ఖర్చులు చేస్తున్నారు. పారిశుద్ధ్యం, వీధిదీపాల నిర్వహణ తదితర పనులకు కార్యదర్శులే సొంతంగా వెచ్చిస్తున్నారు. ఖాతాల్లో డబ్బులు లేకున్నా వారు పాలనను ముందుకు నెట్టుకొస్తున్నారు. నిధులు విడుదలలో జాప్యం జరగడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పేరుకే ప్రత్యేకాధికారులు

పాలకవర్గాల పదవీ కాలం పూర్తయిన తర్వాత పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. వారు ఇప్పటికే వారి ఇతర బాధ్యతల్లో తీరిక లేకుండా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో అదనపు బాధ్యతలు అప్పగించారు. ఒక్కొక్కరికి రెండు, మూడు పంచాయతీల బాధ్యతలు ఉన్నాయి. దీంతో వారు జీపీల పాలనను పెద్దగా పట్టించుకోవడం లేదు. కనీసం వారంలో ఒక్కసారి కూడా గ్రామాలకు రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. కార్యదర్శులే ముఖ్యమైన పనులు, సంతకాల కోసం ప్రత్యేకాధికారుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

వేతనాలు ఇవ్వలేని దుస్థితి

మండలంలోని 17గ్రామపంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రావడం లేదు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఏడాదికి నాలుగు సార్లు పంచాయతీలకు అందజేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రెండేళ్లుగా రావడం లేదు. నిధులు సకాలంలో రాకపోవడంతో అప్పటి పాలక వర్గాల సభ్యులు జేబులో నుంచి ఖర్చు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వాల నుంచి నిధులు రాకపోవడంతో పంచాయతీల నిర్వహణకు సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయాల్సి ఉన్నా.. చాలా గ్రామాలకు ఇవి సరిపోవడం లేదు. దీంతో కార్మికులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయి. చిన్న పంచాయతీలలో ట్రాక్టర్లు నిర్వహణ కష్టంగా మారింది.

సమస్యలు పరిష్కరిస్తాం



గ్రామాల్లో ప్రత్యేక అధి కారులు పర్యటించేలా చర్యలు తీసుకుంటాం. కార్యదర్శుల ద్వార గ్రామాల్లోని నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తాం. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తాం.

– ఎంపీడీఓ శంకరయ్య,అడ్డగూడూరు

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

రామన్నపేట: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును ఇవ్వడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ జిల్లానాయకుడు కందాల దేవేందర్ తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో సంబురాలు నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బర్ల రవి, తలారి పరమేష, కాట్రేగు సంజీవ, చేగూరి మల్లేష్, జుంపాల మల్లేష్, బర్ల బాబురావ, నకిరేకంటి రవిందర్, గణేష్, తలారి లింగస్వామి, కాట్రేగు నాగరాజు, ఎర్రోళ్ల అశోక్, గూని నరేందర్, కుర్మ మహేందర్, చేగూరి అనిల్, కాకి కిరణ్, పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

గుండాల : ఎమ్మార్పీఎస్ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి ఆ సంఘం జిల్లా కోఆర్డినేటర్ నల్ల చంద్రస్వామి మాదిగ పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌ఛార్జి గోపాల్‌దాస్ యాదగిరి, నాయకులు కునగల్ల మల్లేష్, పానుగంటి శ్రీశైలం, గూడెపు వెంకటయ్య, అల్వాల వెంకన్న, గోపాల్ దాస్ కళ్యాణ్, అన్నెపర్తి రాములు, సైదులు, యాదయ్య, పల్లెర్ల యాదయ్య పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

మోత్కూరు : కమ్యూనిస్టు పార్టీలు చేస్తున్న పోరాటాలతోనే గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపాల్టీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో ఆదివారం జరిగిన సీపీఐ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, నాయకులు మొగుళ్ల తిరుపతిరెడ్డి, చాతరాశి సత్తయ్య, సోమిరెడ్డి, మొగుళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి



మొక్కలు నాటుతున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు

రాజాపేట : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా యూత్ కోఆర్డినేటర్ తమ్మలి విజయ్, కన్వీనర్లు పుసునాల రామచంద్రం, సత్యనారాయణ కోరారు. ఆదివారం శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి పురస్కరించుకుని ప్రేమతరువు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నెమిల సమితి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చింతకింది కర్ణాకర్, రమ్య, శ్రీనివాస్, సాయికృష్ణ, నారాయణరెడ్డి, ప్రేమ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం





ఆత్మకూరు(ఎం) : కేక్ కట్ చేస్తున్న స్నేహితులు , మోత్కూర్‌లో స్నేహితుల దినోత్సవం సందర్భంగా కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ఆలేరురూరల్: ఆలేరు మండలం పరిధిలోని గ్రామాల్లో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పిల్లల నుంచి పెద్దల వరకు ఘనంగా జరుపుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. అందరూ కలిసి పద్మావతి గార్డెన్‌లో కేక్ కట్ చేసి ఒకరకొకరూ ఆలింగనాలు చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో ఐడియా శ్రీనివాస్, కస్తూరి వెంకటేష సముద్రాల రవి, జిలలు శ్రీను, నాగేందర్, సంతోష్, శ్రీను, వీరేషం, నర్సింహులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): స్నేహితుల దినోత్సవంను మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988–89 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో కందడి అనంతరెడ్డి, ఎలిమినేటి జహంగీర్, లోడి భాస్కర్, పైళ్ళ గోపాల్‌రెడ్డి, ఎంఎ మతీన్, ఎలిమినేటి నాగేష్, కారుపాటి యాదగిరి, వనం నరసింహ, పంజాల మల్లేశం పాల్గొన్నారు.

మోత్కూర్: అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003–04 సంవత్సరానికి చెందిన 10 వతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు కార్యక్రమంలో మహేష్, లక్ష్మణ్, సురేష్ , రవి,శేఖర్, వెంకటేశం, లింగస్వామి ,లావణ్య, నాగమణి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన విద్యా సంవత్సరం 1995–96 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకేచోట కలుసుకుని స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లో ఒకే చోట కలుసుకుని తమ పూర్వ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో ఆదివారం బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరునొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లను కట్టి, స్వీట్లు తినిపించి వేడుకలను ఉత్సాహంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సీత భాస్కర్, శిక్షకురాలు కొయ్యడ సంధ్యకాశీనాథ్, ఉపాధ్యక్షుడు చింతల రామకృష్ణ, విడెం రామనాథం, ప్రధానకార్యదర్శి చింతకింది కిరణ్, సహాయకార్యదర్శి కేమ విష్ణుమూర్తి, కోశాధికారి కొండమడుగు మల్లేశ్, కడవేరు శేఖర్, చిల్వేరు బాలరాజ్, దోర్నాల రత్నం, కొయ్యడ లింగస్వామి, వనం వెంకటేశం, విడెం విష్ణు, పరమేశ్, రాజశేఖర్, జగదీశ్, బాలరాజు, మునునూరి యాదగిరి, మునిరాజ్, బామండ్ల రాజు, చేరాల లింగస్వామి, బాలాజీ, భాను తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వచ్ఛదనం, పచ్చదనం ప్రారంభం

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు అమలు చేయనున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని మోత్కూరు మండలంలోని దాచారం గ్రామంలో సోమవారం ఉదయం 10 గంటలకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభిస్తారని ఇన్‌చార్జి ఎంపీడీవో శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, గ్రామ, మండల ప్రత్యేక అధికారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు స్వచ్ఛదనం–పచ్ఛదనం

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం నేతాజీ చౌరస్తాలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన, బట్టతో తయారు చేసిన బ్యాగుల పంపిణీ, సీజనల్ వ్యాధులు, కుక్కల బెడదపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



చెక్కులను అందజేస్తున్న నాయకులు

బొమ్మలరామారం : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్ అన్నారు.మండలంలోని సోలిపేట్ గ్రామంలో ఆదివారం మాజీ ఎంపీటీసీ మాందాల రామస్వామితో కలసి పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్యానాయక్, నాయకులు రవీందర్ రెడ్డి, గోలిపల్లి కృష్ణారెడ్డి,నరేందర్ రెడ్డి, పూడూరి అంజనేయులు, ఉపేందర్ యాదవ్, లబ్ధిదారులు మాందాల వంశీ, మొలుగు వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

సంజీవనగర్‌లో ఉచిత వైద్య శిబిరం



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు

భువనగిరి : పట్టణంలోని 18వ వార్డు పరిధిలో గల సంజీవనగర్‌లో గల నల్లపోచమ్మ గుడి వద్ద ఎరుపుల శివప్రసాద్ ఆధ్వర్యంలో నీలిమా ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సుమారు 300 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ నాయకులు నల్లమాస వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కిషన్, సిద్ధివినాయక యూత్ నాయకులు నవీన్‌కుమార్, శ్యామ్, శివప్రసాద్, శ్రీరామ్, ఆకాష్,మేఘనాథ్, భాస్కర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నీర్నెములలో ఉద్యోగుల శ్రమదానం



శ్రమదానం చేస్తున్న ఉద్యోగులు

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామంలో అదే గ్రామానికి చెందిన ఉద్యోగులు ఆదివారం శ్రమదానం చేశారు. ఇటీవల నూతనంగా ఏర్పాటైన నీర్నెముల ఎంప్లాయిస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు స్థానిక పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. మొక్కలకు పాదులు చేసి నీళ్లు పోశారు. పరిసరాల పరిశుభ్రతను గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు, చెడు వ్యసనాల జోలికి పోవద్దని యువతకు సలహా ఇచ్చారు. ఇటీవల బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి ఎదుగాని ఉపేందర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోషియేషన్ అధ్యక్షుడు గంగుల సోమేశ్వర్‌రెడ్డి, గౌరవ సలహాదారులు నోముల నరసింహ, ప్రధానకార్యదర్శి నోముల యాదగిరి, ఉపాధ్యక్షులు చల్ల ఆనంద్, సహాయకార్యదర్శి నాగటి స్వామి నోముల అశోక్, బేతోజు రాణి, నాగటి మంగమ్మ, ముత్యాల నవ్య, పంచాయతీ కార్యదర్శి మిర్యాల లక్ష్మీ, మాజీవార్డుసభ్యులు చలమల్ల గోవర్ధన్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సంస్థాన్ నారాయణపురం: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో పలువురికి మంజురైన సీఎంఆర్ఏఫ్ చెక్కులను ఆదివారం జనగాం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటిఇంటికి తిరిగి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రవి, యాదయ్య, వెంకయ్య, బెల్లంకొండ శంకరయ్య, బైకని యాదయ్య, లక్ష్మయ్య, నాతి లక్ష్మణ్, మంచాల యేసు, చుక్క యాదయ్య,సైదులు, అనిల్, ఎల్లయ్య ఉన్నారు.

నూతన పద్ధతిలో బోధన చేయాలి



ఉపాధ్యాయులకు వివరిస్తున్న సీబీఎస్ఈ రిసోర్స్ పర్సన్

భువనగిరి : విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు నూతన పద్ధతిలో పాఠాలను బోధించాలని సీబీఎస్‌పీ రిసోర్స్ పర్సన్స్ రమాదేవి, రేణు చక్రభర్తీ అన్నారు. ఆదివారం స్థానిక జీనియస్ హైస్కూల్‌లో సీబీఎస్ఈ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్‌లో వారుపాల్గొని మాట్లాడారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులను పరిశీలించిన సులభ పద్ధతిలో విద్యార్థులకు బోధించాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత, ఏవో ఏ రవి, అకాడమిక్ ఇంచార్జి జెరొషి పాటిల్, వివిధ పాఠశాలకు చెందిన 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

భువనగిరి : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య సందర్భంగా స్థానిక జిల్లా కేంద్ర ఆస్పత్రి ఆవరణంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక శాఖ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, నాయకులు చంద్రశేఖర్ గుప్తా నారాయణ,సంతోష్, రాములు, హనుమంతురావు, నవీన్, అవినాష్, విశ్వనాథ్, వినోద్ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న వైశ్య ఫెడరేషన్ నాయకులు

రైతుల అభివృద్ధికి కృషి

అడ్డగూడూరు: రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఇటీవల మృతి చెందిన బండి మహంకాళి, పనుమటి పెద్దరాములు మృతి చెందగా ఎమ్మెల్యే మందుల సామేల్ వారి చిత్ర పటాలను పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి చంద్రయ్య, న్మినగోటి జోజి, దామెర్ల వీరయ్య, కన్నెబోయిన గంగరాజు, బొమ్మగాని భద్రయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న వారిపై కేసు

భువనగిరి క్రైం : అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఎస్వోటీ పోలీసులు దాడి చేసి పట్టుకున్న ఘటన మండలంలోని అనంతారం వద్ద ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతారం తాజ్ పూర్ మార్గంలో గల వాగునుంచి కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడి చేసి ఓ ట్రాక్టర్ ఇసుకను పట్టుకొని సీజ్ చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ మేరకు డ్రైవర్ గోదాను రాజుపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

బీబీనగర్: మండల కేంద్రంలోని లిప్రసీ కాలనీలోని 40 కుష్టు రోగుల కుటుంబాలకు ఆదివారం బేతస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దుప్పట్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, రమేష్, యల్లమ్మ, నర్సింహ్మా, అంజనేయులు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

● ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామన్నపేట: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు



చౌటుప్పల్‌లో జరిగిన సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండల కేంద్రంలోని విజ్ఞావర్ధిని హైస్కూల్‌కు చెందిన 2007–08 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అమృతవనం గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. విద్యార్థులు తమ చిన్ననాటి సంగతులను, అల్లరిపనులను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సమ్మేళనంలో ప్రధానోపాధ్యాయుడు జీవీ సురేష్, కరస్పాండెంట్ కె.యాదగిరిరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ పోతరాజు శంకరయ్య, ఉపాధ్యాయులు బేతోజు సత్యనారాయణశాస్త్రి, రామచంద్రారెడ్డి, రఫీక్, ఉయ్యాల భిక్షమయ్యఎ.ఆదిత్య, మీర్జా సమీబేగ్, బుర్రి మహేష్, కె.సైదులు, ఎం.రాఘవేంద్ర, ఎస్.సైదులు, డి.ఉపేందర్, జీవీ శ్రీనివాస్, బి.లింగస్వామి, కె.స్వాతి, నిక్కత్, ఎ.మౌనిక, ఎల్.ఉష, పి.స్వప్న, ఎం.మమత, కె.మమత తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1992–93 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా జరిగింది. 32ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో మిత్రులంతా ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. యోగక్షేమాలతోపాటు కుటుంబసభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆనాటి సంగతులను నెమరువేసుకున్నారు. ముందుగా పాఠాలు చెప్పిన గురువులు వాకిటి ప్రతాప్‌రెడ్డి, పంతంగి రంగారావు, ప్రసాదరావు, పాండురంగవిఠల్, ధనుంజయ్య, ఊడుగు ఊషయ్యలపై విద్యార్థులంతా పూలు చల్లుకుంటూ వేదికపైకి స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. చనిపోయిన సహచర మిత్రులు, ఉపాధ్యాయులకు నివాళులు అర్పించారు. విద్యార్థులుగా మారిన స్నేహితులు సాయంత్రం వరకు ఆట, పాటలతో సందడి చేశారు.

సంక్షిప్త సమాచారం

రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బొమ్మలరామారం : మండలంలోని హాజీపూర్ గ్రామంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పక్కీరు రాజేందర్ రెడ్డి పార్టీ శ్రేణులను ఆదివారం ఓక ప్రకటనలో కోరారు.ఈ రచ్చబండ కార్యక్రమాన్ని కామారెడ్డి ఎంఎల్ఏ కాటేపల్లి వెంకటరమణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పాల్గొంటారని రాజేందర్ రెడ్డి వెల్లడించారు.

పద్మశాలి సంఘం సమావేశం

భువనగిరిటౌన్: జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం భువనగిరి పట్టణంలోని సుమంగల్ ఫంక్షన్ హాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనుంజయ పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో సిద్దుల పద్మ, గుజ్జ అశోక్, ఆంజనేయులు, ఉన్నారు.

కేరళ బాధితులకు సహాయాన్ని అందించాలి

వలిగొండ : కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడి మరణించిన మృతుల కుటుంబాలను ప్రభుత్వం బాధితులకు సహాయాన్ని అందించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. అదివారం మండలంలోని పులిగిల్ల గ్రామంలో వయనాడ్ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రమౌళి, భిక్షపతి,వెంకటయ్య, సత్తిరెడ్డి,రమేష్, ముత్యాలు, శంకరయ్య, రాములు పాల్గొన్నారు.

వంశరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని చింతబావి గ్రామ వంశరాజ్ సంఘం నూతన కమిటీని ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా ఒంటెద్దు శేఖర్, ఉపాధ్యక్షుడిగా ఒంటెద్దు యాదయ్య, ప్రధానకార్యదర్శిగా ఒంటెద్దు జంగులు, కార్యదర్శిగా ఒంటెద్దు బాలరాజు, కోశాధికారిగా ఒంటెద్దు రమేశ్, కార్యవర్గ సభ్యులుగా ఒంటెద్దు శివ, ధనంజి, శ్రీధర్, సతీష్, విజయ్ ఎన్నికయ్యారు.

శ్రీ పోచమ్మతల్లి దేవాలయ కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లోని చింతబావిలోని శ్రీ పోచమ్మతల్లి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా బండారు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఒంటెద్దు యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా బండారు జంగారెడ్డి, కార్యదర్శిగా ఒంటెద్దు సత్యనారాయణ, కోశాధికారిగా బండారు వినోద్‌రెడ్డి, సభ్యులుగా బానోతు వంశీ, బండారు కరుణాకర్‌రెడ్డి, ఒంటెద్దు భాను ఎన్నికయ్యారు.